# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 9, ఏప్రిల్ 2024 8 పేజీలు


## మేనిఫెస్టో హామీలు పూర్తిగా అమలు చేశారా..?

### వదిలేసిన హామీల సంగతేంటి: షర్మిలారెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న కొన్ని హామీలను నెరవేర్చకపోవడం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రాజెక్టులను పూర్తి చేశాడని, యువతకు ఉపాధి కల్పించడానికి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీపై ఎందుకు నోరు మెదపడం లేదని ఎన్నికల ముందు తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడుగా పేరు చెప్పుకొని ఓట్లను దండుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అధికారంలోకి రాగానే ప్రజలకు, యువత, రైతులను అడ్డగోలుగా మోసం చేసిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి

-5లో

## తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

**– నీటి సమస్య పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230కి ఫోన్ చేయాలి: కలెక్టర్**

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ అధికారులకు సూచించారు. సోమవారం విజయవాడ, ఏపీ సెక్రటేరియట్ లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ ఈ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. విడియో కాన్ఫరెన్స్

-4లో

## రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్ కడప నగరం 28వ డివిజన్లోని కార్పొరేటర్ ఆరిపుల్ల ఆధ్వర్యంలో సోమవారం బండ్ల మిట్ట మసీదు నందు ఇఫ్తార్ విందు నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరభావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, యస్.బి అంజాద్ బాషా పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో విశ్వశాంతికి

-4లో

## కడప 'లయన్స్'కు తొమ్మిది అవార్డులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సభ్యులకు తొమ్మిది అవార్డులు లభించాయి. 2022-23 సంవత్సరానికి గాను సంస్థలో సభ్యత్వాన్ని పెంచడం, ప్రజలకు అవసరమైన చురుగ్గా సేవలు అందించడం, మానవ సంబంధాలు చక్కగా నిర్వహించడం తదితర అంశాలలో ఈ అవార్డులు లభించాయి. దాదాపు సంవత్సరంపాటు సంస్థ అధినేతలు ఈ అంశాలపై సరైన వ్యక్తులెవరో ఎంపిక చేసుకుంటారు. అవార్డుల ప్రధానానికి వారం

-5లో

## గోపవరం పంచాయతీలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం గోప వరం పంచా యతీలోని లింగారెడ్డి నగర్, ఒలీవియా స్కూల్ వద్ద ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రా రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, వాటి లబ్ధి గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైకాపాను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే తమను ఆదరించాలని అన్నారు. మరొకమారు తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పథకాలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె మోషె, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆసం దస్తగిరి రెడ్డి, మార్కెట్ యార్డ్ మెంబర్ గోకుల మేరి, మాల మహానాడు నాయకుడు గోస మనోహర్, ఎంపీటీసీలు ఓబయ్య, ఎద్దుల మహేశ్వర్ రెడ్డి, భూసం రవి, వైకాపా నాయకులు కొండయ్య, వెంకటరాముడు, వేమారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## వరద సమక్షంలో టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలం కుమ్మరిపల్లె గ్రామానికి చెందిన జీరెడ్డి నారపురెడ్డి, శంకర్‌రెడ్డితో పాటు పలు కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి రాజుపాళెం మాజీ జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీరెడ్డి నారపురెడ్డి, శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు 1985 నుండి ఎన్టీ రామారావు వెంట నడిచారన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అంటూ నేను తెలుగుదేశం పార్టీలో చేయడం జరుగుతుం దన్నారు. జీరెడ్డి నారపరెడ్డి, శంకర్ రెడ్డి, కొట్టాల శివారెడ్డి, రమణారెడ్డి, శేఖర్ రెడ్డి, సీతారామిరెడ్డి, రామచంద్రా రెడ్డి, పుల్లయ్య తదితరులు టీడీపీలో చేరడం జరిగిందన్నారు. మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం అని, అందరూ తేదేపాలోకి వలసలు వచ్చారన్నారు.

## సంస్కృతికి ప్రతిరూపం రాష్ట్రగీతం

విశాలాంధ్ర-కడప వైవీయూ : శంకరంబాడి సుందరాచారి రాసిన 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ 'మన రాష్ట్ర గీతం మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపమని, తెలుగు నాట ఉన్న ప్రముఖమైన నదులను, సంస్కృతి సాహిత్యాలను, చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులను గీతంలో ఆయన స్మరించారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. శంకరంబాడి సుందరాచారి 47 వ వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఉదయం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో సమావేశాన్ని నిర్వహించారు. మొదట సుందరాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడు తూ శంకరంబాడి గొప్ప పద్య కవి అని,ఆయనకు తేటగీతి పద్యం అంటే చాలా ఇష్టమని ,దాదాపు ఆయన రచనలు అన్నీ తేటగీతి పద్యాలలోనే రాశారని అన్నారు. విశ్రాంత అధ్యాపకులు కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి మాట్లాడుతూ సుందరాచారి రాసిన మన రాష్ట్ర గీతాన్ని టంగుటూరి సూర్య కుమారి అద్భుతంగా పాడారని అన్నారు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతి పట్టణం లో సుందరాచారి జ్ఞాపకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఆయనకు ప్రసన్న కవి, భావకవి అనే బిరుదులు ఉన్నాయని అన్నారు. కార్యక్రమం లో మండల మురళి,ప్రకాశం,బాల ఓబయ్య,మోతుకూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ పెద్దపీరయ్య స్వాములవారి మహోత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల గ్రామ పంచాయతీలో వెలిసిఉన్న శ్రీశ్రీశ్రీ సిద్దయ్య స్వాములవారి కుమారుడు పెద్ద పీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతాయి. ప్రతిరోజు సుప్రభాత సేవలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమా లను ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా మంగళవారం నుండి బుధవారం వరకు జరుగుతా యి. భక్తులకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు, విద్యుత్ అలంకరణ దీపాలు, మంచినీరు సరఫరా ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు మంగళ వారం ఉదయం తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు శ్రీ పెద్దపీరయ్య స్వాముల వారి శిష్యులు కీ.శే కనపర్తి సున్నపల్లె గ్రామం ఖాజీపేట పూల అలంకరణ చేశారు. రాత్రికి గ్రామో కథలు పాలగిరి సుబ్బారెడ్డి, వారికుమారులు కనపత్తి నాగిరెడ్డి, వారి కుమారులు రాత్రికి ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమంతో పాటు చింతామణి నాటకం శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్, టిటిడి మాజీ చైర్మెన్. అదేవిధంగా బండలాగుడు పోటీలలో భాగంగా 10వ తేది యూత్ యువకులు చిన్న బండ ఎక్కువ దూరం లాగేందుకు వృషభరాజములను ప్రథమ బహుమతి యాదవ్ సంఘం వారు చేతులమీదుగా రూ.30 వేలు, ద్వితీయ బహు మతి 20వేలు, బసిరెడ్డి బాలిరెడ్డి, కీర్తిశేషులు, బియ్యపువారి కుమారులు జోకుపల్లె, తృతీయ బహుమతి 15016 డోలు చిన్నయ్య, చతుర్థ 5016, పంచమ బహుమతి 4016, మధ్యాహ్నం 2గంటలకు పెద్ద బండలాగుడు రాతి దూలమును ఎక్కువ దూరం లాగే వృశభ రాజముల కు ప్రథమ బహుమతి 1,00,16 దాతలు (ముత్యాల పిచ్చిరెడ్డి మాజీ వి.యం) జ్ఞాపకార్థం వారి కుమారులు ముత్యాల రామగోవిందారెడ్డి(జడ్పీటీసీ), ద్వితీయ బహుమతి 70, 116 దాతలు కనపర్తి నాగిరెడ్డి కీర్తిశేషులు కుమారులు రామసుబ్బారెడ్డి (గొడ్లవీడు) నేలటూరు సుబ్బారెడ్డి సింగల్ విండో ప్రెసిడెంట్ మలుగుడిపాడు గ్రామం, తృతీయ బహు మతి 45,116 దాతలు కొనకొండు కొండయ్య ఆచా రి వారి కుమారులు ముడమాల, చతుర్థ బహుమతి దాతలు 30,116 బసిరెడ్డి పుల్లారెడ్డి వారి కుమారులు. పంచమ బహుమతి 15,116. ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్ఐ విద్యాసాగర్ సిబ్బందితో ఏర్పాటుచేశారు. భక్తులకు రవాణా కోసం ఏపీఎస్ ఆర్టీసి బస్సులను ఏర్పాటుచేశారు.

# ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వచ్చేనెల నుంచైనా సామా జిక భద్రతా, ఇతర పెన్షన్ సొమ్మును లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గ్రామ/వార్డు సచివాలయాల వద్దకు వచ్చి పెన్షన్ లు తీసుకోవాలని జగన్ ప్రభుత్వం చెప్పడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమన్నారు. వాలంటీర్లు లేక పోతే జగన్ ప్రభుత్వం ఒక్క రోజు కూడా పని చేసేటట్టు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,35000 వేల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని తెలిపారు. మొత్తం సామాజిక పెన్షన్ లు 65,92,100 ఉండగా ఒక్కొక్క సచివాల య సిబ్బంది 49 మందికి పెన్షన్ డబ్బులు అందించే అవకాశం ఉందన్నారు. కానీ అలా కాకుండా పెన్షన్ దారులనే సచివాలయల వద్దకు రావాలనడం అమానవీయమని, జగన్ పాలన చేతకానితనానికి అద్దంపడుతోందన్నారు. బటన్ నొక్కడం ద్వారా పెన్షన్ దారుల ఖాతాలలో ఒకేసారి పడేటట్టు చేయొచ్చుకదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు ఐటి శాఖ డిమాండ్ నోటీసు ఇవ్వడం దుర్మార్గమని, మోడీ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందన్నారు. అందువల్ల కాంగ్రెస్ తో సహా రాజకీయ ప్రత్యర్థి పార్టీల ఆర్థిక మూలాలు దెబ్బతీసి ఎన్నికల్లో గెలవా లని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇందుకు ఆదా యపు పన్ను శాఖను పనిముట్టుగా ఉపయోగించుకుం టోందని, ఇటీవలనే కాంగ్రెస్ పార్టీకి సంబం ధించి రూ.270 కోట్లను 11 బ్యాంకులలో ఐటి శాఖ స్తంభింప జేసిందని అందులో నుంచి రూ. 135 కోట్లు స్వాధీనం చేసుకుందని వెల్లడించారు. ఇది చాలక రూ.1823 కోట్లు పెనాల్టీ, వడ్డీ చెల్లించాలని గత శుక్రవారం డిమాండ్ నోటీసు ఇచ్చిందన్నారు. అంతటితో ఆగకుండా రూ. 1744 కోట్లు చెల్లించా లని మరో డిమాండ్ నోటీసు ఇవ్వడం దుర్మార్గ చర్య అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి ప్రమాదకారిగా పరిణమించిన బిజెపిని ఓడించాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉందని తెలిపారు. మోదీ నిరం కుశ పాలన చూసిన తర్వాత దేశ ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. కావున రాబోవు ఎన్నికల్లో దేశంలో నూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు కూడా కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# కడప అభివృద్ధి భూపేష్‌కే సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : కడప పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధి టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికే సాధ్యపడుతుందని టీడీపీ యువనేత మల్లెల రవీంధ్ర రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం విశాలాంధ్రతో మాట్లాడుతూ రాష్ట్రము లో వర్షము లేక రైతులు కరువు తో అల్లాడుతుంటే కరువు మండలాలు ప్రకటించి ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా రైతులను సీఎం జగన్ మోసం చేశారని ఆరోపించారు. మైలవరం లో టెక్స టైల్ పార్క్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉందని అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ఊసే లేదని ఎద్దేవా చేశారు. మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంత మం దిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటు లోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశ పెట్టా రన్నారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే చేనేతలకు 200 యూనిట్లు ఫ్రీ గా కరెంటు ఇస్తామ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే కడప పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డి ని ఎంపీ గా గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# పులివెందులలో ఉగాది సందడి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో సోమవారం ఉగాది సందడి నెలకొంది. తెలుగు ప్రజలకు ఉగాది ఎంతో ఇష్టమైన పండుగ, సంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగలల్లో ఉగాదికి ప్రత్యేకత ఉంది. ఉగాది రోజున ఆరు రకాల తీపి, చేదు, ఉప్పు, కారం, పులుపు, వగరు కలిపి పచ్చడి చేసుకుని ఆరగించడం ప్రత్యేకతను చాటుతుంది. ఈ ఉగాది పండుగ రానే వచ్చింది. మంగళవారం తెలుగు ప్రజలు తెలుగు సంవత్సరాది పండుగను జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో పండుగకు కావాల్సిన వస్తువులు, పూజా సామాగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటెత్తారు. ఏ షాపులతో పాటు మార్కెట్, తోపుడు బండ్ల వద్ద ప్రజలు గుమికూడారు. ముఖ్యంగా అరటాకులు, మావిడాకులు తదితర పూజాసామాగ్రి కోసం ప్రజలు తరలి రావడంతో పట్టణం కిక్కిరిసింది. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు పూజా సామాగ్రి ధరలను అమాంతం పెంచేశారు. అయినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో వాటిని కొనుగోలు చేయడంలో ప్రజలు ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు. పూజా సామాగ్రిని ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకున్నామని, రవాణా చార్జీలు విపరీతంగా పెరగడంతో తమకు ఖర్చులు బాగా కలిసొస్తాయని వ్యాపారులు తెలిపారు. అందు వల్ల తాము కూడా తమకు గిట్టుబాటు అయ్యేందుకు ధరలు పెంచాల్సి వస్తుందని వ్యాపారులు వెల్లడించారు.

## జాతీయ స్థాయి ప్రతిభావంతులకు వీసీ ప్రశంసలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : జాతీయ స్థాయి భూగర్భ శాస్త్ర విభాగం విద్యార్థులు ప్రతిభను చాటారు. చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో నిర్వహించిన ఎ.జి.ఇ- 24 (ఆస్పైరింగ్ జియాలజిస్ట్ ఎక్స్‌ట్రావాగాంజా) పేరుతో జాతీయస్థాయి ఈవెంట్ నిర్వహించారు. ఇందులో యోగివేమన విశ్వవిద్యాలయం భూగర్భ శాస్త్ర విద్యార్థులు జి.నితిన్, కె. ఎస్.ఎన్.వర ప్రసాద్,ఎం. కిరణ్ కుమార్, కె.ఇమ్మాన్యుయేల్, జి.విజయ్, ఎం.తరుణ్, ఎం. కళ్యాణ్ జియో పజిల్‌లో ప్రథమ స్థానం, జియో క్విజ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందుకున్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థుల ను వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య , ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భగా భూగర్భ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య కె.రఘు బాబు, ఆచార్యులు వి సునీత, యన్ జయరాజు, సహ ఆచార్యులు డా. ఎస్ శ్రీనివాస గౌడ్, అకడమిక్ కన్సల్టెంట్ డా. ఆర్ సిద్ధిరాజు, పోస్ట్ డాక్ డా. ఇ. బాలాజీ రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులను అభినందించారు.

# ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక తపాల కార్యాలయ సమీపంలోని వెన్నెల ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలను ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి ఆధ్వర్యంలో ఉగాది సంబంధిత ఏర్పాట్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ యొక్క సారాంశాన్ని విద్యార్థులకు వివరించారు. ఉగాది పచ్చడి రుచులను విద్యార్థులకు పంచి పెట్టారు. అనంతరం ఒకరిని ఒకరు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### అంకాలమ్మ ఉత్సవాల సందర్భంగా

# బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చెమ్ము మియ్య పేట, తారక రామా నగర్, వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ వెనుక ఉన్న నూతన పండుగ ఉగాది సందర్భంగా అంకాలమ్మ గుడి ఉత్సవాలు 9,10 తేదీలలో జరుగుసున్నట్లు ఆలయ నిర్వాహకులు లింగారెడ్డి, విశ్వనాథరెడ్డి, వల్లెపు రాజు, మురళి, మక్కల రాజులు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 9 వ తేదీ మంగళవారం లోక కళ్యాణార్థం శాంతి హోమం జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే 10 తేదీన బుధవారం దేవాలయ ఉత్సవాల సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం మూడు గంటల నుండి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 30వేలు, రెండో బహుమతి 20 వేలు,మూడవ బహుమతి 10వేలు, నాలుగో బహుమతి 5వేలు రూపాయలు పోటీలలో పాల్గొన్న విజేతలకు అందచేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

### కూటమి అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యంకు బిజెపి మద్దతు

విశాలాంధ్ర రాజంపేట: రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంధ్యాల ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ సర్కార్ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ కచ్చితంగా అధికారం చేపట్టబోతుందని అన్నారు. కావాల్సిందల్లా కార్యకర్తలు ఈ నెల రోజులు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టీ హరిప్రసాద్, జీకే నాగరాజు, సూర్య చంద్ర, ప్రవీణ్ కుమార్, పత్తిపాటి నవీన్ కుమార్, పి నాగేశ్వరరావు, పి పాపయ్య, డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, లయన్స్ క్లబ్ నాయకులు ఎం రామకృష్ణ నాయుడు, ఆర్య వెంకటసుబ్బయ్య, మద్దిపట్ల మారుతి రామకృష్ణ నాయుడు, టి .లక్ష్మీనారాయణ, గీతాంజలి వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షులు వెంకట నరసయ్య నాయు డు, మాజీ మండలాధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్ నాయుడు, పోతుకుంట నాగేశ్వరావు, మిరియాల సుజాత తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ఆర్టీఐ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్

### ఆధ్వర్యంలో మాజీ సీఎం కిరణ్‌కు ఇఫ్తియార్ విందు

విశాలాంధ్ర-గుర్రంకొండ: బిజెపి రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి టిడిపి అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డికి మాజీ ఆర్టిఐ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు బజారు వీధిలో సోమవారం నిర్వహించారు. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ ఏజాజ్ అహ్మద్, రవి ప్రకాష్ నాయుడు, జగదీష్, ఎల్లుట్ల మురళి, హరి ప్రసాద్ నాయుడు, మౌలా యహసాన్ మాజీ సర్పంచ్ రెప్ప రెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక:షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం: బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని మదనపల్లి నియోజకవర్గం టిడివి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష తెలిపారు. సోమవారం ఆయన రామసముద్రం మండలంలోని మట్లవారిపల్లి వద్ద జయహో బిసి కార్యక్రమానికి విచ్చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జయహో బిసి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వెనుకబడిన వర్గాల కోసం 1983లో మొట్ట మొదట అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని కొనియాడారు. నాటి నుండి నేటి వరకు 40 సంవత్సరాల సుదీర్ఘ కాల వ్యవధిలో బీసీలు టిడిపికి పట్టుకొమ్మలుగా నిలిచారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 2014లో అధికారంలోకి రాగానే ఆదరణ పథకం ద్వారా బీసీలలోని కుల వృత్తులకు 90 శాతం సబ్సిడీతో పరికరాలు అందజేశారన్నారు. ప్రజలు వైకాపాను ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు చిత్తశుద్ధితో పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలపై వైకాప అరాచకాలకు బుద్ది చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్ గౌని వారి శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు యాదవ్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శివశంకర్ మాజీ జెడ్పిటిసి ముని వెంకటస్వామి మాజీ సర్పంచులు వెంకటరమణారెడ్డి రెడ్డి శేఖర్ రమేష్ రెడ్డి బందులు శివ మట్లవారిపల్లి కృష్ణమూర్తి శ్రీనివాస నాయుడు జనసేన నాయకులు చంద్ర సనావుల్లా విశ్వనాథ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు: తాహసిల్దార్

విశాలాంధ్ర-పీలేరు: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పీలేరు తాహసిల్దార్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీలేరు మండలంలోని గోడదేవుపల్లిలో సర్వేనెంబర్ 760లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టతుండడంతో సమాచారాన్ని తెలుసుకొని జెసిపి ద్వారా అక్రమ కట్టడాలు ను కూల్చి వేశామని తెలిపారు.ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-పీలేరు:- రాజంపేట ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కూటమి అభ్యర్థులను పీలేరు నియోజకవర్గం మరియు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాలలోని తెలుగుదేశం- జనసేన- బిజెపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, నల్లారి కుటుంబ అభిమానులు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులు తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారపు రవిప్రకాష్ నాయుడు నల్లారి సోదరులను కలసి మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రాన్ని మరియు విభజన అయిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ను దశదిశల ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. అలాగే ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని సుపరిపాలన అందిస్తూ పీలేరును ప్రత్యేకంగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు మరోమారు మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఎన్డీఏ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం అలాగే పీలేరు టిడిపి అభ్యర్థిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పోటీ చేయడం శుభ పరిణామని సంక్షేమం అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో టిడిపి జనసేన ప్రభుత్వం తోనే సాధ్యమని మల్లారపు రవి ప్రకాష్ నాయుడు అన్నారు.

# మేము టీడీపీలోనే కొనసాగుతాం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు, నల్లారి కిషోర్ అంటే తమకు ప్రాణమని మేము టీడీపీలోనే కొనసాగుతామని పీలేరులోని కోటపల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నాగయ్య ఆయన కుమారుడు శ్రీకాంత్, మేస్త్రి భాస్కర్, కదిరప్పలు అన్నారు. పీలేరు టీడీపీ నాయకులు కోటపల్లి బాబురెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర, శ్రీనాథ్ రెడ్డి ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు రెండు రోజుల క్రితం వైస్సార్సీపీ నాయకులు బలవంతంగా పార్టీ కండువా కప్పారని, తాము సంయుక్తంగా తిరిగి పీలేరు తెలుగుదేశంపార్టీ కార్యాలయం కు వచ్చి తెలుగుదేశంపార్టీ కండువా వేసుకొని తామంతా తెలుగుదేశంపార్టీలోనే కొనసాగుతామని, టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలపడం సంతోషదాయకమని పేర్కొన్నారు.

## వాలెంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలోని ఆమిలేపల్లి మర్రిమాకులపల్లి గ్రామాల వాలంటర్లు ముక్కుమ్మడి రాజీనామాలను ఎంపీడీవో సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రజలకు అందాలనే ఉద్దేశంతో వాలంటీర్ల వ్యవస్థనుతెచ్చారని ఆ సంక్షేమ పథకాలు అందకూడదని ఉద్దేశంతోనే ఇలాంటి కుట్ర పూరిత సమస్యలు తెచ్చి ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారన్నారు,. స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను సమర్థిస్తున్నామని తెలిపారు

### మురళీధర్ రాజుకు ఘన సన్మానం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణంలోని ఇందిరా నగర్‌కు చెందిన పద్య కవిత మురళీధర్ రాజుకు ఘన సన్మానం లభించింది. ఈ మేరకు నెల్లూ రు జిల్లా వెంకటచలం నందు జాతీయ ఉగాది కవి సమ్మేళనం భాగంగా ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం(భారతీయ భాషా సంస్థ మరియు విద్యా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం) తిరుపతిలో తిరుపతి రచయితల సంఘం జాతీయ ఉగాది కవి సమ్మేళనం ఆహ్వానం మేరకు జలకనూరి మురళీధర్ రాజుకు కవి సమ్మేళనంలో నూతన తెలుగు క్రోధి నామ సంవ త్సరం తెలుగు ఉగాది-కలుగు శుభాది అనే పద్య కవితను వినిపించి నందులకుగాను సంస్థ అధ్యక్షులు మాడభూషి సంపత్ కుమార్ మరియు వారి బృందం. మరియు తిరుపతి రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాకం నాగరాజ, తోట వెంకటేశ్వరరావు, ముఖ్య అతిధి వేంకటేశ్వర విశ్వ విద్యాలయ విశ్రాంత ఆచార్య దామోదర నాయుడుచే ఉగాది పురస్కారం గా శాలువా,ప్రశంశా పత్రంతో సత్కరించారు.

కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S. No.322 /2022
Pochimi Reddy Mariavani D/o late P.Lakshmi Reddy Urtur(v) Kadapa ...Plaintiff
Vs
D1. Pochimi Reddy Nirmala D/o Late P.Lakshmi Reddy, Peddacheppali Primary Centure, CHC, R,s,Road, Kamalapuram.
D2. Pochimi Reddy Mary Malleswari W/o Uma Maheswar, Mudumpadu, Kaspa, T.Sundupalli.
D3. The Mandel Revenu Office, Yerraguntla.
D4. R.D.O, Office, Kadapa.
........Defendent.
Notice
ఇందుమూలంగా తెలియపర్చడం ఏమనగా మా క్లైంటు వాదీ పి. మరియవాణి మీపై సూట్ ఓ.ఎస్. నెం. 322/2022, కమలాపురం కోర్టు నందు దావా దాఖలు చేసినది. పార్టీషన్ కొరకు డి1 నుండి డి4 అందరు 15.04.2024 10.00 గంటలకు కమలాపురం కోర్టులో మీరు గాని మీతరపున వకీలు గాని హాజరు కావలెను మరియు అభ్యంతరాలు వున్న యెడల తెలియపర్చవలెను. కాని పక్షములోకోర్టు వారు మీపై ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 15.04.2024
//కోర్టు ఉత్తర్వులమేరకు//
బి. పుష్పరాజ్
పిటిషనరు తరపు న్యాయవాది, కమలాపురం.

## పాఠశాలల సమయం మార్పు చేయాలి

**విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ :** విద్యార్థులకు ఎండల తీవ్రత ఎక్కువ ఉండడం వలన పాఠశాల సమయం మార్పు చేయాలని ఎస్టిఎఫ్ గౌరవాధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు విద్యాశాఖ అధికారులను కోరారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున, వడగాలులు ఎక్కువ విస్తుండ దంవలన వడదెబ్బతో చాలా చోట్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున పాఠశాలల పరీక్ష నిర్వహణ సమయము మార్పు చేయాలని, ఉదయము 7 గంటల నుండి 11:30 వరకు ఉండే విధంగా పాఠశాల సమయం మార్పు చేయాలని,అదేవిధంగా పరీక్ష సమయాన్ని ఉదయం 8 గంటల నుండి 11 వరకు నిర్వహించే విధంగా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎస్టిఎఫ్ రాష్ట్ర నాయకులు తుపాకుల మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర జిల్లా నాయకులు బాలకృష్ణ ,సాగర్, చంద్రశేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

**(మొదటి పేజీ తరువాయి)** అనంతరం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులతో మాట్లాడుతూ... వర్షా భావ పరిస్థితులతో జిల్లాలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో మొత్తం 5450 హ్యాబిటేషన్స్ ఉన్నాయని నీటి సమస్య ఉన్న గ్రామాలలో యుద్ధప్రాది పదికన చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం అవసరమైన గ్రామాలలో వెంటనే టాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ముఖ్యంగా లక్కిరెడ్డిపల్లె, మండ లంలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడిపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలో రామాపురం, గాలివీడు, రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం, సుండుపల్లె, బి కొత్తకోట, తంబళ్లపల్లె, మండలాలలో నీటి సమస్య ఉంద ని ఇక్కడ త్రాగునీటి ఎద్దడి రాకుండా తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు. గ్రామపంచాయతీలు, హ్యాబిటేషన్లు మరియు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్, ఈ మూడు నెలలు క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు యాక్టివ్ గా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో చివరి ఇంటి వరకు తాగునీటి సరఫరా చేయాలని, చివరి ఇళ్ల వరకు నీరు సరఫరా అవుతోందా లేదా అనేదికూడా పరిశీలన చేయాలన్నారు. జిల్లాలోని తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మత్తులకు గురై ఉంటే వెంటనే చేపట్టాలని, ఇందులో ముఖ్యంగా పైప్లైన్ లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు.

హ్యాండ్ బోర్ మరత్తులకు సంబంచి మెకానిక్ ల సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రజలు నీటి సమస్య పరిష్కారానికి ఆర్డబ్ల్యూ ఎస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230 కి ఫోన్ చేసి నీటి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. తాగునీటి కోసం విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నీరు, సెమియానా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వంటి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు.

# విద్యారంగంలో సేవా దార్శనికుడు డాక్టర్ జిఎన్ నాయుడు

### అత్యుత్తమ విద్యా నిలయం రీజెన్సీ నలంద

**విశాలాంధ్ర -రాజంపేట:** కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే నిరూపించిన వ్యక్తి డాక్టర్ జి.యన్ నాయుడు. నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని చెప్పడంలో సందేహం లేదు. విద్యావేత్తగానే నిరుపేద విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందిస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. రీజెన్సీ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుం బాలలో వెలుగులు నింపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థుల సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు తక్కువ ధరకే నాణ్యతమైన భోజనాన్ని అందిస్తూ విద్యార్థుల్లో చిరునవ్వు నింపుతున్నారు. రీజెన్సీ నలంద విద్యాసంస్థల చైర్మన్ జి ఎన్ నాయుడు ఆశయాలకు అనుగుణంగానే నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి ఏ ఓ గూడూరు చందు విద్యాసంస్థను ప్రగతి పథంలో నడిపిస్తున్నారు.అతి తక్కువ ఫీజుతో అత్యుత్తమ విద్యఅంకిత భావం, అత్యంత అనుభవం కలిగిన అధ్యాపక బృందం,డిజిటల్ తరగతులు,ఆధునిక టెక్నాలజీ తో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థినీ, విద్యా ర్థులకు ప్రత్యేకముగా హాస్టల్ సౌకర్యం,విద్యార్థులపై ఒత్తిడి లేని విద్య, సువిశాలమైన కళాశాల ప్రాంగణం,సెమిస్టర్ విధానంలో అతి తక్కువ సిలబస్తో ఎప్పటికప్పుడు పరీక్షలు, దూర ప్రాంత విద్యార్థులకు బస్ సౌకర్యం,విద్యార్థినుల ప్రగతికి ప్రత్యేకముగా "ఉమెన్ సెల్" నిర్వహణ,చదువు పూర్తవగానే ఉద్యోగాన్వేషణలో విద్యార్థులకు సహాయపడే ప్లేస్మెంట్ సెల్ మరియు క్యాంపస్ రిక్రూట్మెంట్ సౌకర్యం, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత కొరకు నిష్ణాతులచే యోగా లో శిక్షణ, కళాశాల ప్రాంగణం లోనే కేంటిన్ సౌకర్యం,గెస్ట్ లెక్చర్స్ నిర్వహణ,వారంలో ఒకరోజు ప్రత్యేక మోటివేషనల్ తరగతులు నిర్వహణ,మోరల్ సైన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు,క్లాస్రూమ్ సెమినార్లో పాటు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లో పాల్గొనేందుకు ప్రోత్సాహం,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు నిర్వహించే ఉద్యోగ నియామక పరీక్షల నిమిత్తం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితోనే రీజెన్సీ నలందాను ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు.

# ఉక్కు పరిశ్రమ సాధనకు పార్లమెంటుకు పంపండి

### కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ వినతి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేయడం ద్వారా తనను పార్లమెంటుకు పంపిస్తే జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి వినతి చేశారు. మండల కేంద్రమైన ముద్దనూరులోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపనల పేరిట నిరుద్యోగ యువతను మోసం చేశారని గుర్తుచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు రెండు దఫాలు శంకుస్థాపన చేసిన సీఎం జగన్ నిర్మాణం పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. సైకో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. 35 సంవత్సరాల నుంచి ఒకే కుటుంబాన్ని ఆశీర్వదించిన సదరు వ్యక్తి పార్లమెంటులో ప్రస్తావించిన అంశాలు ఏమీ లేవని కొత్తగా రాజకీయాలలోకి వచ్చిన తనకు ఓమారు అవకాశం ఇవ్వాలని వినతి చేశారు. ఎన్నికల్లో జమ్మల మడుగు అసెం బ్లీ స్థానం నుండి బీజేపీ అభ్య ర్థిగా బరిలో ఉన్న బాబా య్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కమలం గుర్తుపై కడప ఎంపీ స్థానంలో పోటీలో ఉన్న తన సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆది నారాయణరెడ్డి కూడా తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో ముద్దనూ రు మండల టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

### పార్టీ మారే ప్రసక్తే లేదు..వైసీపీలోనే కొనసాగుతా

**విశాలాంధ్ర-సిద్ధవటం :** తాను పార్టీ మారే ప్రసక్తే లేదని వైసీపీలోనే కొనసాగుతానని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ బాలాజీ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొన్ని దినపత్రికలు తాను పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. నిజా నిజాలు తెలుసుకొని వార్త ప్రచురణ చేయాలన్నారు.రాజంపేట వైకాపా పార్టీ అభ్యర్థులు అమర్నాథ్ రెడ్డి, మిథున్ రెడ్డిల గెలుపు కోసం కృషి చేస్తామని సర్పంచ్ బాలాజీ తెలిపారు.

# ఏదీ.. అలనాటి ఉగాది ఊయల

**విశాలాంధ్ర-పులివెందుల:** ఉగాది అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఊయల, ఉగాది పండుగ అరుదెంచినా ఊయల మాత్రం కనిపించలేదు. గత నాలుగు దశాబ్దాల క్రితం ఉగాడి పండుగ రోజున ఆడపడచులం దరూ ఊయల ఊగడం ఓ సరదాగా ఉంటుంది. కొత్త దుస్తులు ధరించి ఊయల ఊగుతుంటే వారు ఎంతో ఆనంద పరవశులయ్యేవారు. సాంకేతి పరిజ్ఞానంలో విప్లవాత్మకమైన మార్పు లు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఊయల పట్ల ప్రజలు మొగ్గుచూపలేదు. అప్పట్లో చెట్లకు ఊయల వేసుకుని ఊగేవారు. నేడు ఆ వృక్షాలు లేవు, గ్రామానికి పెట్టనికోట వలే కనిపించే చెట్లన్ని మటుమాయ య్యాయి. ముఖ్యంగా కల్లాల చుట్టూ కూడా పెద్దపెద్ద చెట్లు ఉండేవి. కానీ జనాభా పెరిగిన క్రమపరిణామంలో నేడు ఆ కల్లాలన్నీ కాలనీలుగా రూపాంతరం చెందాయి. ఉగాది పండుగకు మాత్రమే ఊయల దర్శనమిచ్చేది. అంటే ఉగాది పండుగవేళ ఊయలకు ఎంతో ప్రాధాన్యత ఉందని స్పష్టమవుతోంది. పైగా ఉగాదికి ఇతర ప్రాంతాలల్లో ఉన్న ఉద్యో గులు, ఉపాధ్యాయులు, వ్యా పారులు, విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా ఉగాది పండుగకు వారి వారి స్వగ్రా మాలకు చేరుకుం టారు. దీంతో పట్టణాలతో పాటు పల్లెటూళ్లన్నీ సందడిగా కనిపిస్తుంది. పాశ్చాత్యపోకడల మైపు ప్రజలు మొగ్గుచూపిన వేళ ఆ ఊయలలు, ఆ సరదాలు, ఆ సందడి కనుమరుగై పోయిందని చెప్పవచ్చు. పైగా పంచాంగ శ్రవణం కూడా జ్యోతిష్కులు పఠనం చేశా రు. రాబోవు కాలంలో వర్షం, తిధి తదితర వివరాలు జ్యోతి ష్కులు చక్కగా వివరించేవారు. దీన్ని బట్టి ప్రజలు కూడా వాటి విధానాలను ఆచరిస్తారు. మాధ్యమిక ప్రసారాలల్లో పంచాంగ శ్రవణం ప్రసారమవు తోంది. దీంతో కొంత మంది జ్యోతిష్కులు వారి జీవనభృతి కోల్పోతున్నారని ప్రజ లు చెబుతున్నారు. మొత్తంమీద ఎంతో సరదాలను తెచ్చిపెట్టే ఉగాది ఊయల నవీనం యుగంలో కనిపించకుండా పోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

## ఎన్నికల్లో శాంతియుత వాతావరణం కల్పించాలి

**విశాలాంధ్ర- జమ్మలమడుగు :** జమ్మల మడుగు నియోజకవర్గం లో గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ క్రింద తెలిపిన పోలింగ్ బూత్ లలో 83, 84, 85, 86, 87, 88, 89, 90, 149, 150, 151, 152 బూత్‌లలోని ప్రజా ఓటర్లను బెదిరించి పోలింగ్ బూత్‌లలో కక్ష సాధింపు, రాజకీయ ప్రభావం, రిగ్గింగ్‌ల కారణంగా చాలా సంవత్స రాలుగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని, అలాగే ఈ పోలింగ్ బూత్ లకు సంబంధించి గత ఎన్నికలలో ఇద్దరు ఐపిఎస్ లు మరియు స్థానిక పోలీసుల మీద కూడా దాడులు చేయడం జరిగింది కాబట్టి క్రిటికల్ బూత్‌లు 83,84, 85, 86, 87,88, 89, 90, 149, 150, 151, 152 బూత్ లను గుర్తించి, అదనపు సాయుధ బలగాలు, కేంద్ర బలగాలు మరియు సీసీ టీవీల ను అందించి శాంతియుత వాతావరణం కల్పించాలని అందువల్ల ప్రజాస్వామ్యం ప్రకారం వారి ఓటును వినియోగించు కోవాలని ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించాను. సుధీర్‌రెడ్డి తరఫున ఆయన మామ సీనియర్ న్యాయవాది అయిన చాగంటి రఘురామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారికి వినతిపత్రం ఇచ్చారు.

### ..ఎంతో పవిత్రమైనది

**(మొదటి పేజీ తరువాయి)** ఆ అల్లాహ్ ను ప్రార్థించ డం జరుగుతుందని, పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అభినందనీయం అన్నారు. కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులుపీకే అఫ్జల్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ నబి రసూల్, నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, కువైట్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి,ఇమ్రాన్, కమల్ భాష, జహీర్, అజ్మతుల్లా, పవర్ అల్తాఫ్ గౌస్లు,మత గురువులు, ముస్లిం ప్రముఖులు, వైసీపీ నాయకులు, పసుపులేటి మనోజ్ కుమార్, జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ చైర్మన్ రిజ్వాన్, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్‌తో కలిసి పలు సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలం మేజర్ గ్రామ పంచా యతీ పరిధిలోని ఎర్రచందనం పార్క్ వద్ద సోమవారం ఉదయం వాకర్స్ అసోసియేషన్ వారితో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కలిసి వాకింగ్‌లో పాల్గొని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం ఇండోర్ షెటిల్ కోర్టు వద్ద వెళ్లి షెటిల్ క్రీడాకారులను ఆప్యాయంగా పలకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలపై మాట్లాడారు. మరోక సారి మీ అందరి సహకారంతో జగనన్న ను ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోపెట్టాల్సిన భాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ప్రముఖ న్యాయ వాదులు ఆర్ సి సురేష్ బాబు,శిద్దిలింగం మధుసూదన్,వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, డాక్టర్లు ఎవి. రత్నం, భాస్కర్ రాజు, ఉపసర్పంచ్ తోట శివసాయి,శ్రీనివాస డ్రెసెస్ కృష్ణ ,వైసిపి పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, సర్పంచ్ నాయని హరికృష్ణారెడ్డి, ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి,ఉదయ్ కుమార్ రాజు,సంగరాజు సుబ్రమణ్యంరాజు, కంపరాజు నాగేంద్రరాజు,బజాజ్ షోరూం అధినేత చింతల రవి పాల్గొన్నారు.

## సమర్థవంతమైన పాలన చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సమర్థవంత మైన పాలన చంద్రబాబు తోనే సాధ్యమ ని మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల బాష అన్నారు. రాష్ట్రం విడిపోయి అల్లకల్లోలంగా ఉన్నప్పుడు రాష్ట్రానికి నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సమర్థవంతమైన పాలన అందించి రాజధాని లేని రాష్ట్రంగా ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా చేసుకొని సమర్థవంతంగా పాలన చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల భాష అన్నారు. సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో సుగవాసి ప్రసాద్‌బాబు, పోలు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సుంకేసుల బాష మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలకు అన్యాయం జరిగిందని టీడీపీ హయాంలో మైనార్టీలకు పెద్దపీట వేసి మైనార్టీలను ఆదుకున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యుడు నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి విజయం నల్లేరుపై నడకేనన్నారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం 30వేల మెజారిటీతో గెలుస్తారని ఆయన కితాబిచ్చారు. రాజంపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున టీడీపీలోకి వలసలు జరగడంతో టీడీపీ పుంజుకుందని సుగవాసి సుబ్రమణ్యం విజయం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ నియోజకవర్గం లోని లక్ష్మీపాలెంలో మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్ లో కో కన్వీనర్లు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలను చేసిన అభివృద్ధిని ప్రచార అస్త్రాలగా చేసుకుని ప్రజల ముందుకు వెళ్లి వారికి వివరించడం జరిగింది. విద్య వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో యద్దారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రజినీకాంత్, నారాయణ, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదుపరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – సుండుపల్లె : మండలం అధికార వైకాపా పార్టీకి భారీగా గండి పడింది ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి వైకాపా టికెట్ నిరాకరిం చడంతో పార్టీకి దూరంగా ఉంటూ ఎటువంటి కార్యక్ర మంలో పాల్గొనకుండా ఉంటున్న నేతలు సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాసి ప్రసాద్ బాబు, పోల్ సుబ్బారెడ్డిల సమక్షంలో మండలానికి చెందిన నాయకులు మంత్రి శివారెడ్డి పాటు పలువురిని తెలుగు దేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పెట్టిన పార్టీ అభ్యర్థి విజయం కోసంకృషి చేయమని తెలియజేశారని అన్ని విధాల పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటా మని హామీ ఇచ్చారన్నారు మండలానికి చెందిన మంత్రి శివారెడ్డి తో పాటు రాయవరం ఉప సర్పంచ్ ఆకుల శివ కుమార్, అమృతయ్య నాయుడు, సుధాకర్ నాయుడు,సురేష్ బాబు, మహేశ్వర రాజు, అశోక్, బలరాంతో పా టు సిద్ధవటం వీరబల్లి నందలూరు రాజం పేట, ఒంటిమిట్ట మం డలాలనుండి భారీగా చేరారు. సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ సుబ్బరాయుడు, దేగలవారి పల్లి వైకాపా నేత, శంకర్ రెడ్డి మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి మల్లు భాస్కర్ రెడ్డి లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, భాకరా పేట సర్పంచ్ తుర్ర ప్రతాప్, నాయుడు, ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి ఎంపీపీ ప్రతి నిధి జ్యోతి చంద్రశేఖర్ మూలపల్లి మాజీ సర్పంచ్ పాపయ్య గజ్జల రఘునాథరెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, పాలకొం డయ్య యాదవ్, పార్ల రమణ పుత్ర బాబు తదితర మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు భారీగా చేరారు వైకాపా ప్రభుత్వంలో మండల పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవని గ్రామ సర్పంచులకు ఎలాంటి గౌరవం లేకుండా పోయిందని ప్రజా ప్రతినిధులకు గ్రామాల్లో వైకాపా ప్రభుత్వంలో విలువలు లేవని అభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని తెలుగు దేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని తెలుగు దేశం పార్టీలో మరి కొంతమంది త్వరలో పార్టీలో చేరుతారని అన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుం దని అందుకు నిదర్శనం చంద్ర బాబు పాలిచ్చే ఆవులాంటి వారని చింతరాచపల్లె సర్పంచ్ ప్రతినిధి బొడ్డే రమణ అన్నారు. సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో సుగవాసి ప్రసాద్‌బాబు, పోలు సుబ్బారెడ్డి సారథ్యంలో వైసీపీ నుంచి బొడ్డే రమణ నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరి టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జాతీయ ప్రాజెక్టు పోలవరం, రాష్ట్రానికి రాజధాని ఏర్పడుతుందని మనకు రాజధాని లేని రాష్ట్రంగా ఉండటం సగం దరిద్రంగా ఉందన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో కియా ఫ్యాక్టరీ, అమర్ రాజా ఫ్యాక్టరీ ఇలా ఎన్నో పరిశ్ర మలు వచ్చాయని జగన్ సీఎం అయ్యాక ఉన్న ఫ్యాక్ట రీలు మూతపడి కార్మికులు రోడ్డున పడి ఉపాధి లేకుండా చేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రాజెక్టులు, వనరులు సాధించే శక్తి సామర్థ్యాలు ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. ఆయన వెంట చింతరాచపల్లె పంచాయతీ నుంచి పెద్ద ఎత్తున పది వాహనాలలో తరలివెళ్లారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోబొడ్డే రమణ ఉన్నారు.

# మేనిఫెస్టో హామీలు పూర్తి అమలు చేశారా?

(మొదటి పేజీ తరువాయి) వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు యాత్రలో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభజన బిల్లు ఏ రోజైనా కేంద్ర ప్రభుత్వంతో చర్చించిన పాపానా పోలేదని, ఐదేళ్ల పూర్తి కావస్తున్న ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం, మద్య నిషేధం మన ఆంధ్రప్రదేశ్‌కు ఏ ఒక్క పరిశ్రమ అయినా తెచ్చాడని, ఐదేళ్లలో రాక్షస పాలన చేశారని, మళ్లీ ఎన్నికలు వచ్చాన ప్రజల ముందుకు హంతకులను ప్రోత్సహిస్తూ ముందుకొస్తు న్నా రని అన్నారు. రాజన్న రాజ్యం ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రజలందరూ ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కడప పార్లమెంట్ సభ్యులుగా నన్ను గెలిపించాలని కోరారు. నాన్నగారి ఆశయాన్ని చిన్నా యన ఆశయాన్ని బతికించాలని మళ్లీ ఇందిరమ్మ రాజ్యంతోనే మొదలవుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసే ప్రభుత్వ కావాల్నా ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కావాల్నా ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. గతంలో చంద్రబాబు మన రాష్ట్రానికి చేసింది ఏమి లేదని మరో రెండు పార్టీలతో కూటమితో వస్తున్నారని వారిని నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ రాజ్యసభ సభ్యుడు నర్రెడ్డి తులసీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టులతో పాటు రైతులను కూడ నట్టేటముంచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని మన రాష్ట్రానికి కేంద్రం నుండి ఏ ఒక్క పరిశ్రమలు గాని తేలేని ప్రభుత్వం ఈ వైకాపా ప్రభుత్వం అన్నారు. 25ఎంపీలు ఇస్తే కేంద్రం నుండి ప్రత్యేక హోదా సాధిస్తామన్న జగన్‌మోహన్ రెడ్డి కేంద్రం వద్ద ఎంపీలను తాకట్టుపెట్టారని అన్నారు. ఇలాంటి ముఖ్య మంత్రికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో కూడ ప్రజలను మోసం చేశారని, అమరావతికి మోడి తెచ్చిన నీరు మట్టిని అందించిన ప్రజలను మోసం చేసిన రైతులను, నిరుద్యోగ యువత ను మోసం చేసిన ఘనత చంద్రబాబు, మోడికే దక్కు తుందన్నారు. వైఎస్ సునీత రెడ్డి మాట్లాడుతూ తన తండ్రిని చంపిన వారిని శిక్షించాలని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సమిష్టి కృషితో కృషి చేయాలని, వైకాపాను ఓడించేందుకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, ఉత్తన్న, బి.మఠం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ అమర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల పంచాయతీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ప్రభుత్వ సలహాదారులను పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం కన్వీనర్ రమణారెడ్డి, డాక్టర్ మార్కా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, సర్పంచ్ వీరయ్య, నారాయణ, చిన్న వీరయ్య, డాక్టర్ బాబు, యేసు రత్నం, మద్దయ్య, నారాయణ, వెంకట్రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కల్లూరు గురువు రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచ్ రవి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆప్కాబ్ డైరెక్టర్. సర్పంచ్ రమణారెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, రామయ్య, వైసిపి కార్యకర్తలు, ప్రజలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా కోట గంగమ్మ ఆలయ 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల కోట గంగమ్మ ఆలయంలో సోమవారం ఆలయ వార్షికోత్స వం నీ ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు నిర్వహించారు. ఆలయ అర్చకులు తెల్లవారు జామునే కోట గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు హోమాలు పూజలు అలంకరణ కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

# ..తొమ్మిది అవార్డులు

(మొదటి పేజీ తరువాయి) రోజుల ముందు సభ్యులకు ఈ విషయం తెలియజేస్తా రు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు లయన్స్ క్లబ్ విభాగం పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.రామచంద్ర ప్రకాశరావు ఆదివారం ప్రొద్దుటూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో వీరికి అవార్డులను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య విభాగం నుంచి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.చిన్నపరెడ్డి, లయన్ లేడి కె.విజయలక్ష్మి, బోర్డు సభ్యులు కె.సంజీవరెడ్డి, డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, జోన్ చైర్మన్, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, ఉపాధ్యక్షులు గౌరీశంకర్, సహాయ కార్యదర్శి బోగాల కొండారెడ్డి, సభ్యులు కోట సత్య నారాయణ, సుశీల్‌లకు ఈ ఈ అవార్డులను అందజేశారు. ఎక్కువ మంది సభ్యులను చేర్చి సమాజ సేవలో భాగస్వామ్యం కల్పించడంతో పాటు ఎక్కువమార్లు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ అవార్డులు అందజేస్తున్నామని తెలిపి ప్రత్యేకంగా అభినందించారు.

## ఎండలు మండుతున్న వేళ..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బద్వేలు : ఎండలు మండిపోతున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండి వడదెబ్బ గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని చీమంకు ప్రభుత్వ వైద్య శాల సూపరింటెంట్ డాక్టర్ రాంప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలి. ఎండలోకి తప్పనిసరిగా వెళ్లే వారు సన్‌స్క్రీన్ లోషన్స్ తప్పనిసరిగా వాడాలి. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్ల తాగడం ఆరోగ్యానికి మంచిది. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి. ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్, గ్లౌజులు వాడాలి.తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలి. ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలి. వేడి వాతవరణంలో భౌతిక కార్యకలాపాలు చేయటం అంత మంచిది కాదు. ఒకవేళ మీరు ఎండలో భౌతిక కార్యకలాపాలను చేసినట్లయితే ఎక్కువ నీటిని లేదా శక్తిని అందించే ద్రావనాలను త్రాగండి. సూర్యరశ్మికి బహిర్గతమైనపుడు సోడియం వంటి ఎలక్ట్రోలైట్ వంటి ద్రావణాలను త్రాగటం చాలా మంచిది. వేసవికాలంలో దోకులు, వాంతులు, అలసట, బలహీనంగా కనిపించటం, తలనొప్పి, కండరాలలో తిమ్మిరులు, మైకం వంటి లక్షణాలు బహిర్గతమైన వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవటం చాలా మంచిది ఇలాంటి జాగ్రత్త లు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ చూచించారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో గండి సుబ్బారెడ్డి విశ్రాంతి ఉద్యోగం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పి రవి రెడ్డి పార్టీ నాయకులు తో కలిసి సుబ్బారాయుడు నివాసానికి చేరుకొని మృతి దేహాన్ని పూలమాల చేసి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం నగరంలోని వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు అబ్దుల్ నజీర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది తన నివాసానికి చేరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రవి రెడ్డి వైసీపీ నాయకుడు అబ్దుల్ నజీర్ ను ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు త్వరగా వైద్యులు తెలిపిన సూచనలు అబ్దుల్లా తప్పనిసరి పాటిస్తే త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ రాజుపాలెం సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజొళ్ల శ్రీనివాస్ రెడ్డి మొహమ్మద్ సాదిక్ నారద మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాల్ రాష్ట్ర సలహా సభ్యులు ప్రసాద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సలహా సభ్యుడు హిదయితుల్లా నగర కోపరేటివ్ సభ్యుడు పజుల్. ఇర్ఫాన్ భాష అంబటి సురేషు గుప్తదారుడు ఆర్ వి ఎన్ ఆర్ వార్డ్ కౌన్సిలర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ఉగాది సందడి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో సోమవారం ఉగాది సందడి నెలకొంది. తెలుగు ప్రజలకు ఉగాది ఎంతో ఇష్టమైన పండుగ, సంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగల్లో ఉగాదికి ప్రత్యేకత ఉంది. ఉగాది రోజున ఆరు రకాల తీపి, చేదు, ఉప్పు, కారం, పులుపు, వగరు కలిపి పచ్చడి చేసుకుని ఆరగించడం ప్రత్యేకతను చాటుతుంది. ఈ ఉగాది పండుగ రానే వచ్చింది. మంగళవారం తెలుగు ప్రజలు తెలుగు సంవత్సరాది పండుగను జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో పండుగకు కావాల్సిన వస్తువులు, పూజా సామాగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటెత్తారు. ఏ షాపులతో పాటు మార్కెట్, తోపుడు బండ్ల వద్ద ప్రజలు గుమికూడారు. ముఖ్యంగా అరటాకులు, మావిడాకులు తదితర పూజాసామాగ్రి కోసం ప్రజలు తరలిరావడంతో పట్టణం కిక్కిరిసింది. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు పూజాసామాగ్రి ధరలను అమాంతం పెంచేశారు. అయినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో వాటిని కొనుగోలు చేయ దంలో ప్రజలు ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు. పూజా సామాగ్రిని ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకున్నామని, రవాణా చార్జీలు విపరీతంగా పెరగడంతో తమకు ఖర్చులు బాగా కలిసొస్తాయని వ్యాపారులు తెలిపారు. అందు వల్ల తాము కూడా తమకు గిట్టుబాటు అయ్యేందుకు ధరలు పెంచాల్సి వస్తుందని వ్యాపారులు వెల్లడించారు.

## పేదల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి.. సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - బద్వేలు : సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు భగత్ సింగ్ నగర్ కాలనీలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దలపల్లి బాలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా భగత్ సింగ్ నగర్ లో పేద ప్రజలు నివాసం ఉన్నారన్నారు. ఇదే తరుణంలో కరెంటు నీటి సదుపాయాలు లేకపోయినా అక్కడే నివాసం ఉన్నారని అయితే గత ఏడు సంవత్సరాల నుంచి కరెంటు బిల్లులు కడుతున్నారని అయితే ఎన్నోసార్లు మేము బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతాం మున్సిపాలిటీ పన్నులు కడతాం మాకు ఇంటి పన్నులు ఏర్పాటు చేయండి అని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని పరిస్థితి నేడు ఉన్నటువంటి మున్సిపల్ కమిషనర్ ని కలిసి భగత్ సింగ్ నగర్ వాసులు పన్నులు కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. మీరు అయినా ఇంటి పన్నులు కట్టించుకోండి మా భగత్ సింగ్ నగర్ వాసులకు ఇంటి పన్నులు ఏర్పాటు చేసేందుకు మీకు ఎందుకు అభ్యంతరం అని అడిగారని అదేవిధంగా బద్వేల్ పట్టణంలో నిన్నటికి లేని రూములు రేపటికి నిర్మించుకుంటున్నటువంటి తరుణంలో వారికి అప్పటికే మున్సిపాలిటీ పన్నులు ఏర్పాటు చేస్తున్నారని కానీ పేద ప్రజల దగ్గరికి వస్తే ఎన్నో రూల్స్ అడ్డు వస్తాయని ఇది సరైనటువంటి పద్ధతి కాదు అని 10 ఏళ్ల అక్కడే విష సర్పాల మధ్య నివాసము ఉంటూ జీవనం సాగిస్తున్నటువంటి భగత్ సింగ్ వాసులకు ఇంటి పన్నులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా పన్నులు కట్టడానికి సిద్ధంగా మేము ఉన్నామని కమిషనర్‌కి తెలపడం జరిగింది. ఇదే తరుణంలో సానుకూలంగా స్పందించి మీకుపన్నులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు అనిల్ భరత్ బ్రహ్మ భగత్ సింగ్ నగర్ వాసులు నాగసుబ్బయ్య ఏసన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్సార్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్‌లో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని వైయస్సార్ మెల్ల లేక్ ఫ్రంట్ లో ఉగాది సం బరాలు నిర్వహించనున్నట్లు శిల్పా రామం పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. శిల్పారామంలో సోమవారం ఆయన సంబరాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈనెల 9న ఉగాది పం డుగను పురస్కరిం చుకొని సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే డ్యాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు. ఈనెల 11న రంజాన్ పండుగ సందర్భంగా పులివెందుల మహేష్ యస్. కె. ఫిల్మ్ స్టూడియో శ్రీ డ్యాన్స్ మాస్టర్ శర్వన్ ఆధ్వర్యంలో సాంస్కృ తిక కార్యక్రమాలు అదే విదంగా ఈనెల 17న శ్రీ రామ నవమిని పురస్కరించుకొని స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున స్కూల్, పులివెందుల వారి చిన్నారులచే డ్యాన్స్ మాస్టర్ చిట్టి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయ వలసినదిగా ఆయన కోరారు.

## గండిక్షేత్రంలో ఉగాది ఉత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో క్రోధి నామ సంవత్సరం ఉగాది పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. 9 వ తేదీ వేకువజామునే స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం, అనంతరం భక్తాదులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. ఉదయం ఉచిత ప్రసాదం, మధ్యాహ్నం పండుగ భోజనం వడ్డించడం జరుగుతుందన్నారు. అనంతరం వేద పండితులచే పంచాంగ శ్రవణం, ఆలయ అర్చకులకు సన్మాన కార్యక్రమం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం (మెరవని) నిర్వహించడం జరుగుతుందని కావున భక్తాదులెల్లరు పై కార్యక్రమములలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## భావితరాల భవిష్యత్తుకు నిలయం రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్

### నూతన విద్యా విధానమే మా లక్ష్యం: డైరెక్టర్ రవీంద్ర నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: నేటి ఆధునిక యుగంలో భావితరాల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులకు నాణ్యమైన, కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూనే మరోవైపు నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టడం జరుగుతోందని రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ ఎస్. రవీంద్ర నాయుడు, కరస్పాండెంట్ కే. శంకరమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు విశా లాంధ్రతో మాట్లాడుతూ నేటి బాలలే.. రేపటి భావితరాల పౌరులు అనే సూక్తితో సామాన్య ప్రజల తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ తనదైన శైలిలో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలను స్థాపించిన అనతి కాలంలోనే రాజంపేటలో తమ పాఠశాలకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులకు కొత్తదనం, అన్ని మౌలిక వసతులు కలిగిన విశాలమైన, పరిశుభ్రమైన క్లాస్ రూములను ఏర్పాటుచేసి విద్యను అందించడం జరుగుతుందన్నారు. నర్సరీ నుండి ఐదో తరగతి వరకు ప్రత్యేకమైన శ్రద్ధతో ప్లే, వే మెథడ్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు యాక్టివిటీ బేసిడ్ క్లాసులను నిర్వహిస్తున్నామన్నారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఐఐటి,ఒలంపైడ్ క్లాసులను అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు విశాలమైన ఆట స్థలంలో క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సాంకేతికపరంగా విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, డిజిటల్ క్లాసులను నిర్వహిస్తున్నామన్నారు. వీటితోపాటు డాన్స్, కరాటే, హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు తక్కువ ఫీజు తో నాణ్యతవైన విద్యను అందించడమే తమ లక్ష్యం అన్నారు.

ఎన్నికల నిఘావేదిక

## బద్వేలు నియోజకవర్గ కన్వీనర్‌గా గురుమూర్తి

విశాలాంధ్ర -బద్వేలు : మే 13 వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా, ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలకు లోబడి, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఓటర్లందరూ నిర్భయంగా ఓట్లు వేయునట్లు ఓటర్లను చైతన్యం చేయుటకై కడప జిల్లాలో ఎన్నికల నిఘావేదిక స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 7,ఆదివారం కడప నగరంలో జరిగిన జిల్లా ఎన్నికల నిఘావేదిక సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్లను వై.యస్.ఆర్ కడప జిల్లా కన్వీనర్ సురేష్ సహాయం నియమించారు. బద్వేలు నియోజకవర్గ కన్వీనర్‌గా బద్వేలు గురుమూర్తిని నియమించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం లోగల 7 మండలాల్లో సమావేశములను ఏర్పాటుచేసి ఓటర్లను చైతన్యం చేసి, మండలాల్లో నిఘావేదిక సభ్యులను నియమించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు కృషి చేస్తామన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటి పట్టణం లోని బోస్ నగర్‌లో ఉన్న నారాయణ పాఠశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ ఖాదర్‌వల్లి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాఠశాల ఏజీఎం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ ఖాదర్‌వల్లి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు కుల మతాలకతీతంగా అందరూ సమానమే అనే భావనతో తెలుగు సంవత్సరం హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు ఈ పండుగ ఎంతో ఘనంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నందిని, సుగుణ, వేణి, యువరాజ్,నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత డిఈకి పుత్తా నివాళులు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం విశ్రాంత గద్దం సుబ్బారాయుడు యాదవ్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి స్థానిక నాయకులకు కలిసి విశ్రాంతి ఉద్యోగి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అంతకముందే మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

### ఉత్తమ జిల్లా చైర్మన్ గా పోతుగుంట రమేష్ నాయుడు



విశాలాంధ్ర -రాజంపేట: లైన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట సభ్యులకు ప్రొద్దుటూరులో జరిగిన లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ చంద్రప్రకాష్ రావు అవార్డ్స్ ఫంక్షన్‌లో రాజంపేటకు చెందిన పోతు గుంట రమేష్ నాయుడుకు ఉత్తమ జిల్లా చైర్మన్ అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ రీజన్ చైర్మన్గా షేక్ అబ్దుల్లా అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ ప్రెసిడెంట్ గా వై సుబ్రమణ్యం రాజు ఎన్నుకోబడినారు. వీరు ముగ్గురికి అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే మొత్తం 316 లయన్స్ జిల్లా లో ఎక్కువ సేవా కార్యక్రమాలు నిరంతరం చేసిన కారణంగా ఈ అవార్డులు వీరికి వచ్చినందుకు క్లబ్ సభ్యులు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ మేము ముందు ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఇండియా ఓటమి అభ్యర్థులను

# కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## ఎమ్మెల్యే అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్

విశాలాంధ్ర - సుండుపల్లె : కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాజంపేట సిపిఐ అభ్యర్థి విశ్వనాథ్ నాయక్ తెలిపారు. సుండుపల్లిలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఝరికోన ప్రాజెక్టు కాలువలు, ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైసీపీ పార్టీ 30 కోట్లు నిధులు తెచ్చుకోలేక రోళ్ల మడుగు తాగునీటి పథకాన్ని పూర్తి చేయక మండల ప్రజల దాహార్తిని గాలికి వదిలేసారని.ఏ ముఖం పెట్టుకుని వైసిపి టిడిపి నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తారని విమర్శించారు. అలాగే రాయచోటి నుండి సుండుపల్లికి డబుల్ రోడ్డు పూర్తి చేయక ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పించా ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం సిపిఐ పాదయాత్ర చేసేంతవరకు వైసీపీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు.ముఖ్యంగా రాజంపేట నియోజక వర్గం పెత్తందార్ల చేతిలో నలిగిపోయారని రాజంపేట నియోజక వర్గం ఎటువంటి అభివృద్ధి చేయలేదని అధికార ప్రతిపక్ష పార్టీలను నమ్మద్దని యువత బడుగు బలహీన వర్గాలు గమనించి అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హాఫీజిల్లా, మహబూబ్బాషా,హసన్ ఖాన్ లంబాడ సంఘం జాతీయ అధ్యక్షుడు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## నాసిరకం ఆహార పదార్థాలను విక్రయిస్తుంటే చర్యలు తీసుకోరా

### బహుజన యువసేన అధ్యక్షులు పునీత్

విశాలాంధ్ర-మదనపల్లి: నాసిరకం ఆహార పదార్థాలను అమ్ముతుంటే చర్యలు తీసుకోరా. అనుమతి లేని బేకరిని సీజ్ చేస్తారా చేయరాఅంటూ ఉన్నతాధికాంలకు బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశారు. అకారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు..సోమవారం బహుజన యువసేన ఆధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ కాలనీ నందు ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బేకరీ ఎదుట ప్రజలను, మరీ ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి హాని కలిగించే కృత్రిమ రంగులను ఎక్కువ శాతం వినియోగిస్తూ ఆహార పదార్థాలను తయారు చేస్తూ, చాలా రోజులు నిల్వ ఉంచి చెడిపోయిన పదార్థాలను అమ్ముతూ, ఫుడ్ లైసెన్స్ లేకుండా బేకరీ, హోటల్ ను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఫుడ్ లైసెన్స్ లేకుండా బేకరీలు, హోటల్స్ నిర్వహిస్తుంటే మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. ప్రజలు, పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఇలాంటి బేకరీలు, హోటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చర్యలు తీసుకోలేని పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరీష్, చిరంజీవి, శశి, సుధాకర్, ఆదినారాయణ, బాలు, పూర్ణచంద్ర, జగదీష్, శశి కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు

### సోమవారం ఆకట్టుకున్న వెండి అలంకరణ

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: నీరుగట్టువారిపల్లి నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం నందు ఉగాది ఉత్సవాలను సోమవారం నుంచి నిర్వహించ నున్నట్లు తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు ఉప్పు రామచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 8 న శుక్రవారం అమ్మవారికి దీపాలు మోసే కార్యక్రమం, ఏప్రిల్ 9 న మంగళవారం జ్యోతి ఉత్సవం మరియు అగ్నిగుండం ప్రవేశం, ఏప్రిల్ 10 న బుధవారం ఉట్ల తిరునాల, ఏప్రిల్ 11 న గురువారం అమ్మవారి చీరలు, లడ్డూ వేలం కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ ఉప్పు రామచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు మోడెం సిద్దప్ప, నీలకంఠ, ప్రభాకర్, లోకేష్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, కె.వి.నాగరాజు, కమలమర్రి క్రిష్ణ, డాక్టర్ వెంకటేష్ నార్నవరం, మోడెం రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -కాశినాయన : కలసపాడు పట్టణంలోని బద్వేల్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి జ్యోతి ఇంటింటికి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అదే తరుణంలో ఆమె మాట్లాడుతూ ఇంటింటికి ప్రచారం తిరుగుతున్నప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మేము మీ వెంట ఉంటాం హస్తం గుర్తుకు ఓటు వేస్తాం కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డిని కూడా విజయ దుంకా మోగిస్తాం అని కలసపాడు పట్టణ ప్రజలు ఎన్డి విజయ జ్యోతికి బ్రహ్మ రథం పట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అన్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అచ్చుతరాజు, గుర్రప్ప,జకరయ్య ,హుస్సేన్, వెంకటేశ్వర్లు, రవి బాబు, సుధాకర్ రెడ్డి, నరసింహా రెడ్డి, గంగయ్య, నరసింహ, ప్రసన్న కుమార్, సిద్దయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మీట్స్‌లో రే ప్రోగ్రామింగ్ ఆఫ్‌మైండ్‌పై అవగాహన

విధాలాంధ్ర-మదనపల్లె: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజ సైన్స్, మదనపల్లె నందు రే ప్రోగ్రామింగ్ అఫ్ మైండ్ పై అవగాహన సదస్సు ను ఇంజినీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ ప్రత్యూష సుబ్బా రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన మెదడుపై పరిశోధనలు జరిగిన కొద్దీ కొత్త కొత్త విషయాలు తెలుస్తూనే ఉంటాయి అని, మన మెదడు గురించి మనం తెలుసుకోవడం కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది అని అన్నారు. మనం ఆలోచించే విధానమే మన జీవితంలో ప్రతిదాన్ని నిర్ణయిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి అని, ఉదాహరణకు, తరచూ చిరాకు పడే ఒక వ్యక్తి, తాను నిరుత్సాహంగా ఉండడమే కాక, చుట్టూ ఉన్న వ్యక్తులను కూడా నిరుత్సాహపరుస్తాడు అని అన్నారు. అదే విధంగా, ఎప్పుడూ హుషారుగా పనిచేసే ఒక వ్యక్తి, తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సాహపరుస్తాడు అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ భావోద్వేగాలను, ఒత్తిడిని అధిగమించి శాంతంగా జీవించడానికి సహాయపడే ఆలోచనా విధానాన్నే ఎంచుకో వాలని అన్నారు. ఐఐఎస్ టాపర్ అయిన ముత్య ల రాజు, చంద్రుడు మొదలైన వారు కొందరి ప్రత్యేక ప్రతి భావంతుల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫస్ట్ ఇయర్ కో ఆర్డినేటర్స్ డాక్టర్ చంద్ర మోహన్, డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం - మరింత చేసి చూపిస్తాం

### మూడవ వార్డులో షాజహాన్ భాషా

విశాలాంధ్ర-మదనపల్లి: : ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం మదనపల్లి పట్టణంలోని రామారావు కాలనీలో ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌భాష ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఈసారి మళ్లీ తనకి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందుతాయాని షాజహాన్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు ఇంచార్జ్ ఆలకుంట శ్రీనివాసులు, బెస్త సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మడితం రమణ, రామకృష్ణ బండ, వినీత్, బి కార్తీకేయ పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మ బంధువును :ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తాను బీసీ కుటుంబాల సోదరుల మధ్యలో జన్మించానని, బీసీల ఆత్మ బంధువును అని ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే రాచ మల్లు బీసీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేను పుట్టింది, పెరిగింది, చదువుకుంది, సావాసం చేసింది, రాజకీయం చేసిది బీసీ సోదరులతోనే అని తెలిపారు. బీసీ కుటుంబాల ఆర్థిక స్తోమ త, సంస్కృతి, వారి అలవాట్లు, వారి మానసిక స్థితి అన్ని తెలిసిన వాడిని అని, బీసీ సోదరుల కుటుంబ సభ్యులం దరిని సమానంగా చూసి గౌరవమివ్వ గలిగానని అన్నారు. బీసీ కులానికి చెందిన శేఖర్ యాదవ్‌ని ఎంపీపీని చేశానని అతని పరిపాలన తక్షత విశయంలో ఏమాత్రం జోక్యం చేసుకోలేదని తెలిపారు. అదేవిధంగా భీమునిపల్లె లక్ష్మిదేవి ని మున్సిపల్ ఛైర్మెన్ చేయడంతో మరికొందరికి కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లను చేయించానని అన్నారు. వారికి పదవి ఇవ్వాలి కానీ, పెత్తనం చేయకూడదని పూర్తిగా స్వేచ్ఛనిచ్చా నన్నారు. తన సొంత నిధులతో బీసీ సోదరులకు నాయి బ్రా హ్మణులకు రూ.1కోటి రూపాయలతో కళ్యాణ మండపం, రజకకులస్తులకు రూ.1 కోటితో కళ్యాణ మం డపం, ఉప్పర కులస్తులకు కళ్యాణ మండపం, భవణ నిర్మా ణనులకు, ఫోటో అసోసియేషన్ వారికి ఇలా ప్రతి ఒక్కరికి తన సొంత నిధులతో వారి గౌర వాన్ని రెట్టింపు చేశాన న్నారు ఎమ్మెల్యే అభ్యర్థిగా రాచమల్లు మరియు మాజీ ఎమ్మె ల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గల వ్యత్యాసాన్ని చూడాలని కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు ప్రజల సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది పండుగను పురస్కరించుకొని షడ్రుచులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పండుగల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. తెలుగు పండగలలో ఉగాది పండుగకు ప్రత్యేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకట సుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొ న్నారు. పులివెందుల పట్టణం చందమామ డాబా వెనక భాగాన నివాసముంటున్న కొమ్మెర హరినాథ్ టీడీపీ నుంచి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా సాయంత్రం ఎంపీ అవినాష్ రెడ్డి హరినాథ్ గృహానికి వెళ్లి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు అలాగే హరినాథ్‌కు సంబం ధించిన దాదాపు మరో 50 కుటుం బాలకు వైసిపిలో చేరాయి వీరిని కూడా ఆయన కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానిం చారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్పీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఆదరణ లభించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా కూటమిగా ఎంతోమంది వస్తున్నారని వారి అందరికీ రాబోయే ఎన్నిక ల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. కొంతమంది ఏ విధంగా పడితే ఆ విధంగా మాట్లాడుతు న్నార ని ఎవరెన్ని మాట్లా డినా ప్రజలు నమ్మే పరిస్థి తుల్లో లేరని అభివృద్ధి చేసిన పార్టీకే ప్రజలు పట్టంకడతారని ఆయన అన్నారు. కార్యక్రమం లో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొం డూరు మండల ఇన్‌చార్జి మదన్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, రోషన్‌రెడ్డి, వేల్పుల రామ లింగారెడ్డి, బయపురెడ్డి, జెసిఎస్ ఇన్‌చార్జి చంద్ర మౌళి, అలాగే కొమెర హరినాథ్‌తో పాటు కొమెర వెంకటకుల్లాయప్ప, సంపంగి, శంకర్, కొమెర హరీష్, తమ్మిశెట్టి సాంబశివ, శశికిరణ్, సాయి కుమార్, వై ప్రసాద్, పి ప్రసాద్ ధరణి ఈశ్వర్,, హబీబుల్లా, షేక్అలీ, మౌలా,, షేక్ మస్తాన్, వై రామ చంద్రారెడ్డి, పెద్దన్న, చంద్ర శేఖర్, మనోహర్, సేక్షావలి, బాష, రాజేష్ గౌడ్, రామాంజనేయరెడ్డి, మల్లేష్ బాబు, షేక్ ముభారక్, సర్దార్‌బాషా, మహేంద్ర, మంజుల, శశిధర్, మారుతీ, బత్తల యశ్వంత్, నాగేంద్ర, వల్లపు వంశీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని బద్వేల్ నియోజకవర్గపు అదనపు సమన్వయ కర్త విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరులకు రోజ విడిపించారు. అనం తరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతోనే ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలగురివి రెడ్డి, ప్రభు, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్‌లో వైసీపీ ఎన్నికల ప్రచారం

### ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని చైర్మన్ అభ్యర్ధన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని 3వ కౌన్సిల్ వార్డు సుందరయ్య నగర్ కాలనీలో సోమవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప వద్దకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ హయాంలో చేకూరిన ప్రయోజనాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని మరోమారు గెలిపించా లని వినతి చేశారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరున పలకరిస్తూ యోగక్షేమాల ను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో చైర్మన్‌కు సాదరస్వాగతం లభించింది. గత టీడీపీ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గమనించి జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలని కోరారు.

## షర్మిలమ్మ పాదయాత్రకు జనాలు కరువు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కాంగ్రెస్ పార్టీ తర పున ప్రచా రంలో ఉన్న షర్మిల రెడ్డి పాద యాత్రకు జనాదరణ లేదని వైసిపి ఎస్సీ సెల్ జిల్లా, నగర నాయకులు అన్నారు. సోమవారం నగరంలోని ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ షర్మిల రెడ్డి మీరు ప్రజలను రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేసినప్పటికీ మా నాయకులు జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో ఉన్నారని తెలుసుకో అన్నారు. వివేకానంద రెడ్డిని చంపిన హంతకులను వెంటబెట్టుకుని ప్రచారం చేస్తే ప్రజలు ఎలానమ్ముతారనన్నారు.వివేకానంద రెడ్డిని ఎవరు చంపారో అందరికీ తెలుసని అన్నారు. తెలంగాణలో పార్టీ పెట్టి తెలంగాణ కాంగ్రెస్ లో మీ పార్టీ విలీనం చేసి ఆంధ్ర ప్రదేశ్ వచ్చి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు అన్నారు. మీరు ఇలానే ప్రచారం చేస్తే మా వైకాపా మహిళా నాయకురాలు నిన్ను అడ్డుకోవడం తప్పదన్నారు. ఈ సమావేశంలో వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, నగర అధ్యక్షులు కంచుపాటి బాబు, నాయకులు ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు త్యాగరాజు, పల్లె కొండు సంపత్ కుమార్, కే బాబు, స్వర్ణ లక్ష్మీనారాయణ, రవి, బండి ప్రసాద్, శ్యామ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.